జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 10 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 7



# సమగ్ర వైద్యం.. సమీప సేవలు

- సింగరేణి ఆసుపత్రి సేవల్లో మెరుగుదల
- ఆధునిక వసతులతో ముందడుగు
- చేరువలోనే నిపుణుల వైద్య శిబిరాలు
- పది రోజుల్లో అందుబాటులోకి క్యాత్ ల్యాబ్ సేవలు
- గ్రీన్ ఎనర్జీ దిశగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి
- హాస్పిటల్స్ బలోపేతానికి యాజమాన్య సహకారం అభినందనీయం
- — ప్రజాజ్యోతితో సీఎంఓ డా. కిరణ్ రాజ్



7 లో...



# తగ్గుట... పెరుగుటకేనా...!

2 లో..

- మద్యం ప్రియులకు బంపరాఫర్
- ఎమ్మార్పీ కంటే రూ. 10 తగ్గింపు అమ్మకాలు
- మందుబాబులను ఆక ట్టుకునేందుకేనా ఈ ఆఫర్
- సిండికేట్ కుదరకపో వడంతో పోటీగా రూ. 10 తగ్గింపు
- సిండికేట్ అయితే దోచుకుంటారంటున్న మందుబాబులు

సాధారణంగా మద్యం బాటిల్ పై యంఆర్పీ రేట్లకు అమ్మడం లేకపోతే సిండికేట్ అయితే ముక్కుపిండి మరి బాటిల్ పై రూ. 25, బెల్ట్ షాపుల నిర్వాహకులు మరో రూ. 20 నుంచి రూ. 25 కలిపి వసూలు చేసిన విషయం విదితమే. కానీ ఇల్లందులో మాత్రం విచిత్రంగా కొన్ని మద్యం దుకాణాలలో బాటిల్ యంఆర్పీ పై రూ. 10 తగ్గించి అమ్ముతున్నారు. ఇల్లెందులో పలు వైన్స్ షాపులు మందు బాబులకు బంపరాఫర్ ఇస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు సిండికేట్ దందాలో ఒక్కో క్వార్టర్ కు రూ. 40 నుంచి రూ. 50 అధికంగా వసూలు చేసిన విషయం బహిరంగమే.

● ఇల్లందు, ప్రజాజ్యోతి




# సమన్వయంతో తొలి విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయాలి

◆ కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం నిర్వహించనున్న తొలి విడత ఎన్నికల కోసం కేటాయించిన సిబ్బంది తమ విధులకు సంబంధిత కేంద్రాల్లో రేపు ఉదయం తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సమయానుసారంగా తరలించాలని అన్నారు. పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రి తగినన్ని ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. పోలింగ్ రోజు

మిగతా 2 లో...

# మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి




**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి విడత పోలింగ్ ను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై

మిగతా 2 లో...

# గుర్తు.. గుర్తుంచుకోవాల్సిందే..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09, ప్రజాజ్యోతి ;** గ్రామ పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఓటింగ్ విధానం పై జిల్లా వ్యాప్తంగా మరింత అవగాహన అవసరం కనిపిస్తోంది. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా పేరు – ఫొటో – గుర్తు స్పష్టంగా కనిపించే విధంగా ఓటింగ్ చేస్తుండడంతో ప్రజలకు ఎన్నికల విధానం చాలా సులభతరమైంది. అయితే గ్రామ పంచాయతీ ఎన్నికలు మాత్రం పూర్తిగా ఇందుకు భిన్నం. ఇక్కడ ఇప్పటికీ పూర్వకాలం నాటి




సంప్రదాయ బ్యాలెట్ పేపర్ విధానమే అమలులో ఉండడం వల్ల, ఓటర్లు తప్పనిసరిగా తమ అభ్యర్థి గుర్తును గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. పంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థి పేరు ఎక్కడా కనిపించదు. తెలుగు వర్ణమాల క్రమంలో అంకెలతో నెంబర్ మాత్రమే ఉండి, ఆ నెంబర్ కు ఎదురుగా సర్పంచ్ లేదా వార్డు సభ్యునికి కేటాయించిన గుర్తు మాత్రమే ముద్రించబడుతుంది. అంటే మీరు ఎవరికి ఓటు వేయాలనుకుంటున్నారో, ఆ నాయకుడి పేరు తెలుసుకోవడం ఒక్కటే సరిపోదు — వారి గుర్తును గుర్తుగా గుర్తుంచుకోకపోతే ఎన్నికల రోజు అయోమయం తప్పదు. జిల్లా వ్యాప్తంగా చాలా గ్రామాలలో

మిగతా 2 లో...

## సమన్వయంతో తొలి విడత పంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరగనుండటంతో, ప్రజల్లో అవగాహన కల్పించేలా పంచాయతీ వాహనాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తుతో పాటు వీడియో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని, వీడియో కెమెరాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం పర్యవేక్షించేలా అమర్చాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహనతో పనిచేయాలని, వారు కలిగే సందేహాల నివృత్తికి తగిన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు తరలించేందుకు అవసరమైన రవాణా వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకుని, నిర్దేశించిన రూట్లలోనే తరలించాలన్నారు. పోలింగ్ రోజు నివేదికలు సమర్పించేందుకు ప్రత్యేక ఆపరేటర్ ను నియమించి, వారికి తగిన శిక్షణ ఇచ్చి సమయానికి అన్ని నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, సంబరాలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన భోజనం, రవాణా వంటి సదుపాయాలు ఖచ్చితంగా కల్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది, పోలీసు సిబ్బంది పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పెద్ద పంచాయతీలు అయిన భద్రాచలం, సారపాక ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలకు తగినంత సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల పరిశీలకులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో అందజేసి తగు సూచనలు చేయాలన్నారు. ఈనెల 11న ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి ప్రతి రెండు గంటలకు ఓసారి పోలింగ్ శాతం నివేదికను టీ పోల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించాలని, పోలింగ్ సజావుగా జరిగేందుకు ప్రీసైడింగ్ అధికారులకు రిటర్నింగ్, జోనల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్ లు, ఇతర సిబ్బంది సహకరించాలన్నారు. మొదటి విడత ఎన్నికల పోలింగ్ కు సంబంధించి ఓటర్లకు సకాలంలో పోలింగ్ స్లిప్స్ అందజేయాలన్నారు. మరో రెండు విడతల గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో కొన్ని గ్రీన్ పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, జిల్లాలోని మణుగూరు, అశ్వాపురం, బూర్గంపహాడ్, భద్రాచలం, పినపాక, చర్ల, కరకుగూడం మండలాల పరిధిలో 159 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగనున్నాయ నీ, ఎన్నికల నిర్వహణ కోసం 1,428 పోలింగ్ స్టేషన్లు, 1,713 మంది పోలింగ్ అధికారులు, 2,295 మంది సిబ్బంది నియమించారని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఐడిఓసి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తిచేసి, అవసరమైన అన్ని సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పోలింగ్ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియలపై స్పష్టమైన సూచనలు అందించినట్లు తెలిపారు. భద్రాచలం–సారపాక వంటి ప్రధాన పంచాయతీల్లో బ్యాలెట్ బాక్సుల రవాణా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్, మధ్యాహ్నం 2 గంటలకు లెక్కింపును ప్రారంభించి సాయంత్రంలోపు ఫలితాలు ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సాధారణ పరిశీలకులు సర్వేశ్వర్ రెడ్డి, ఎక్స్ పెండిచర్ అబ్జర్వర్ లావణ్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి , డిపిఓ సుధీర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




- మద్యం ప్రియులకు బంపరాఫర్
- ఎమ్మార్పీ కంటే రూ. 10 తగ్గింపు అమ్మకాలు
- మందుబాబులను ఆకట్టుకునేందుకేనా ఈ ఆఫర్
- సిండికేట్ కుదరకపోవడంతో పోటీగా రూ. 10 తగ్గింపు
- సిండికేట్ అయితే దోచుకుంటారంటున్న మందుబాబులు

**సాధారణంగా మద్యం బాటిల్ పై యంఆర్పీ రేట్లకు అమ్మడం లేకపోతే సిండికేట్ అయితే ముక్కుపిండి మరి బాటిల్ పై రూ. 25, బెల్ట్ షాపుల నిర్వాహకులు మరో రూ. 20 నుంచి రూ. 25 కలిపి వసూలు చేసిన విషయం విదితమే. కానీ ఇల్లందులో మాత్రం విచిత్రంగా కొన్ని మద్యం దుకాణాలలో బాటిల్ యంఆర్పీ పై రూ. 10 తగ్గించి అమ్ముతున్నారు. ఇల్లెందులో పలు వైన్స్ షాపులు మందు బాబులకు బంపరాఫర్ ఇస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు సిండికేట్ దందాలో ఒక్కో క్వార్టర్ కు రూ. 40 నుంచి రూ. 50 అధికంగా వసూలు చేసిన విషయం బహిరంగమే.**

● ఇల్లందు, ప్రజాజ్యోతి

కొత్త వైన్స్ లు ప్రారంభమైన వేళ గతంలో సిండికేట్ నిర్వహించిన వ్యక్తికి ప్రస్తుతం 8 షాపులలో 3 వైన్స్ షాపులు దక్కడం, మిగతా వారికి మిగిలిన 5 షాపులు రావడంతో సిండికేట్ పొత్తు వివాదంగా మారిందనే చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు వైన్స్ షాపులలో మందుబాబులను ఆకట్టుకునేందుకు ఎమ్మార్పీ ధర కంటే రూ. 10 తగ్గించి మద్యాన్ని విక్రయించడం గమనార్హం. అంతేకాకుండా సిండికేట్ వ్యవహారం కుదరకపోవడంతో వైన్ షాపులలో బ్రాండెడ్ మద్యం సైతం అందుబాటులో ఉంచడం జరుగుతుంది. గతంలో సిండికేట్ వల్ల బ్రాండెడ్ మద్యం మొత్తం బెల్ట్ షాపులకు అధిక ధరలకు విక్రయించి మందు బాబుల జేబులను గుల్ల చేయడం తెలిసిందే. ఇప్పుడు అందుబాటులో వైన్స్ లలో బ్రాండెడ్ మద్యం ఉండడం అందులోనూ ఎమ్మార్పీ ధర కంటే రూ. 10 తగ్గించి అమ్మకాలు జరగడంతో మందుబాబులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ మరల సిండికేట్ గా మారితే ప్రస్తుతం తగ్గించి ఇస్తున్న ధరలకు డబుల్ వసూలు చేస్తారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని 8 వైన్స్ దుకాణాల్లో మూడు దుకాణాల్లో ఎమ్మార్పీ ధర కంటే రూ. 10 తక్కువ ధరకు మద్యాన్ని విక్రయిస్తుండడం గమనార్హం. వైన్స్ యజమానుల మధ్య కొనసాగుతున్న సిండికేట్ పోటీతో మూడు వైన్స్ లలో ఈ యంఆర్పీ ధర కంటే తక్కువ ధరకు విక్రయిస్తుండడం జరుగుతుంది. దీన్నిబట్టి చూస్తే మద్యం వ్యాపారులకు సాధారణ ఎమ్మార్పీ ధరలకు విక్రయిస్తే భారీగా లాభాలు చేకూరుతున్నప్పటికీ సిండికేట్ పేరుతో మందు బాబుల జేబులకు అధిక ధరలతో చిల్లులు వేస్తున్నారని చెప్పకనే చెప్పొచ్చు. మందు బాబులు మాత్రం వైన్స్ సిండికేట్ కాకుండా చొరవ తీసుకోవాలని వేడుకుంటున్నారు.

### ♦ సిండికేట్ కై పోటాపోటీ

ఇల్లెందులో మద్యం సిండికేట్ కై పోటాపోటీగా పావులు కలుపుతున్నట్లు సమాచారం. మొన్నటి వరకి సిండికేట్ వ్యాపారాన్ని నిర్వహించిన వ్యక్తి తిరిగి సిండికేట్ ను నిర్వహించాలని చూస్తుండగా అందుకు విరుద్ధంగా మరో వర్గం సిండికేట్ ను దక్కించుకోవాలని చూస్తున్నట్లు తెలుస్తుంది. పాత సిండికేట్ నిర్వాహకులు, నూతన సిండికేట్ కోసం ప్రయత్నాలు చేసే వారి మధ్య పోటా పోటీ వల్ల ప్రస్తుతానికి సిండికేట్ ఆలస్యం అవుతుందని స్పష్టమవుతుంది. ఇదిలా ఉంటే సిండికేట్ పొత్తు కుదరొద్దని మందుబాబులు కోరుకుంటున్నారు. సిండికేట్ ఓకే అయితే బ్రాండెడ్ మద్యం వైన్స్ షాపు లలో అందుబాటులో ఉండదని, అధిక ధరలకు బెల్ట్ షాపులలో కొనుగోలు చేయాల్సి వస్తుందని మందుబాబులు వాపోతున్నారు. ఏది ఏమైనా సిండికేట్ కాకుండా ఇలానే వైన్స్ లలోనే అన్ని రకాల మద్యం బ్రాండ్ లు దొరికేలా చూడాలని, సిండికేట్ ను ప్రోత్సహించవద్దని మందుబాబులు కోరుతున్నారు.

## గుర్తు.. గుర్తుంచుకోవాల్సిందే..!

(మొదటి పేజీ తరువాయి...)

ఇప్పటికీ “బ్యాలెట్ లో పేరు కనిపించదా?” అంటూ ప్రజలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చదువు తక్కువగా ఉన్నవారు, మొదటిసారి ఓటు వేసే యువతలో ఈ సందిగ్ధం ఎక్కువగా కనిపిస్తోంది. ఇదే నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు ఇప్పుడు ప్రచారంలో తమ గుర్తుల ప్రచారానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. గోడచిత్రాలు, ఇంటి బయట గుర్తుల పెయింటింగ్, గ్రామ సమావేశాలు——ఎక్కడ చూసినా “మా గుర్తు ఇదే” అని ప్రజలకు గుర్తు చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఎన్నికల రోజు బ్యాలెట్ చూసి నిర్ణయం తీసుకునే పరి



స్థితి లేదనే అవగాహనను ప్రతి ఇంటికి చేరవేయడానికి అభ్యర్థుల బృందాలు ప్రత్యేక శ్రద్ధ పెట్టుతున్నాయి. ఈ విషయంలో ఆయా స్థాయి ఎన్నికల అధికారులు కూడా స్పష్టంగా చెబుతున్నారు. బ్యాలెట్ పేపర్ లో పేర్లు ఉండవని, అందువల్ల ప్రతి ఓటరు ముందుగానే తమ అభ్యర్థి గుర్తును స్పష్టంగా గుర్తుంచుకోవాలని. గ్రామాల్లో ప్రచార బృందాలు అందించే గుర్తుల జాబితాను ఇంట్లోనే తిరిగి చూడాలని, సందేహాలుంటే పోలింగ్ రోజు కాకుండా ముందుగానే అభ్యర్థులను సంప్రదించాలని సూచిస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఈ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్ల ప్రధాన బాధ్యత గుర్తు గుర్తుంచుకోవడమే. ఓటు మీ చేతిలో ఉన్న హక్కే అయినా, అది సరైన నాయకుడి వరకు చేరాలంటే గుర్తు గుర్తుండటం అత్యంత అవసరం. అందుకే ఈసారి జిల్లా వ్యాప్తంగా ఒకే మాట వినిపిస్తోంది.. “గుర్తు.. తప్పకుండా గుర్తుంచుకోవాల్సిందే.”నని.

# శాసనసభ ఎన్నికల ఫలితాలు పునరావృతం కావాలి

- సిపిఐ ప్రజాప్రతినిధుల తోనే గ్రామాల అభివృద్ధి
- అభివృద్ధిని కాంక్షించి సిపిఐ అభ్యర్థులను గెలిపించండి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- పాల్వంచ మండలంలో పలు పంచాయతీలలో కూనంనేని విస్తృత ప్రచారం





**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:** గ్రామపంచాయతి ఎన్నికల్లో శాసనసభ ఎన్నికల ఫలితాలు పునరావృతం అయ్యేవిధంగా ప్రజలు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కోరారు. పాల్వంచ మండలంలోని నాగారం, రంగాపురం, నాగారం కాలనీ, తోగుడెం, జగన్నాధపురం, బసవతార కాలనీ, లక్ష్మీ దేవిపల్లి, కొత్త సూరారం, పాత సూరారం, పాండురంగాపురం తండా, ప్రభాతి నగర్ పంచాయతీల్లో మంగళవారం అయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సిపిఐ బలపరిచిన సర్పంచులు, వార్డు సభ్యులు, సిపిఐ నాయకుల సంయుక్త సమావేశాల్లో అయన పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా గడిచిన రెండేళ్లలో అభివృద్ధి ఫలాలు అందించడం జరిగిందని, ఎన్నో ఏండ్లుగా పరిస్కారానికి నోచుకోని సమస్యలు పరిష్కరించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే సిపిఐ మద్దతు పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామీణ ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా విజ్ఞతతో తమ వేసి గ్రామాల అభివృద్ధి, సమస్యల పరిస్కారానికి బాటలు వేయాలని కోరారు. ప్రచార కార్యక్రమాల్లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం జిల్లా కార్యవర్గ సభ్యులు, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సర్పంచ్ అభ్యర్థులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే వేటు తప్పదు



**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే బహిష్కరణ వేటు తప్పదని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లచ్చగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మాజీ సర్పంచ్ మాడే సునీత పోటీలో ఉండగా, అదే గ్రామ పంచాయితీకి చెందిన కొడెం కృష్ణ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తూ, పార్టీ నిబంధనలు పాటించకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఇల్లందు మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పనిచేసిన సస్పెండ్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా 29 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకునే విధంగా ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈసం రోజా, ముక్తి సమత, ఆళ్లెం వెంకటేశ్వర్లు, ఈసం శ్రీరాములు, రాధక్క, ప్రతాప్, యువజన నాయకుడు సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ప్రకటించిన తెలంగాణ ఆరాధ్యులు మహోన్నత నేత సోనియా గాంధీ

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల
- కొత్వాల ఆధ్వర్యంలో సోనియా జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:** 4 కోట్ల తెలంగాణ ప్రజల 60 సంవత్సరాల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ అగ్ర నేత సోనియాగాంధీ తెలంగాణా ప్రజల ఆరాధ్యులు అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. యూపీఏ మాజీ అగ్ర నేత ఏఐసీసీ సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు కేక్ ను కట్ చేసి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ యూపీఏ చైర్మన్ గా ప్రధాని పదవి చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ పదవిని త్యాగం చేసి మన్మోహన్ సింగ్ను ప్రధానిని చేసిన త్యాగశీలి సోనియాగాంధీఅని కొనియాడారు.సోనియా కుమారుడు రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జాలె జానకి రెడ్డి మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి ,వర్ధన్ కలగట్ల ,నాగిరెడ్డి, ఎస్.కె చాంద్ పాషా, డిస్ నాగేశ్వరరావు, సందు ప్రభాకర్, సోమ వెంకట రెడ్డి ,ఆడెపు చిన్న వెంకట రామయ్య ,మార్గం అంకయ్య ,అజ్మీర జగదీష్ ఇట్టబోయిన రాజశేఖర్ ,ఆడెపు దయాకర్ ,శీలం పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విజయ్ దివాస్ వేడుకలు





**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ఏర్పాటులో కీలక ఘట్టమై, ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 2009 డిసెంబర్ 9న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేసినందున మంగళవారం విజయ్ దివాస్ ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు. అనంతరం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు డిసెంబర్ 9 అని, దశాబ్దాల ఆశ ఆవేదన ఆకాంక్షల ఉద్విఘ్నభరితంగా మారిన ఈరోజు ప్రత్యేక రాష్ట్రసాధన ప్రక్రియకు అధికారికంగా శ్రీకారం చుట్టిన సుదినం అన్నారు. రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ప్రజలు ఆనాటి టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ మెడలు వంచిన అద్భుతమైన సందర్భం డిసెంబర్ 9 ప్రకటన అని, తాను సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అంటూ అకుంఠిత దీక్షతో కేసిఆర్ చేపట్టిన ఆమరణ నిరాహారదీక్ష యావత్ భారతదేశాన్ని కదిలించిందని గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడు ఆరోగ్యం క్షీణిస్తుందన్న ఆందోళనతో తెలంగాణలోని ప్రతి ఒక్కరు రోడ్లెక్కి ఆందోళనకు దిగటంతో ఆనాటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రపంచ శాంతియుత ఉద్యమ చరిత్రలో ఇది ఒక అద్భుతమైన ఉద్విగ్నమైన ఘట్టమన్నారు. 16 సంవత్సరాల చరిత్రకు దినోత్సవాలు నిర్వహించడం అనేది గొప్ప విషయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, జిల్లా ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, మాజీ వార్డు కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, కడకంచి పద్మ, సామల మాధవి, వాంకుడోత్ తార, చీమల సుజాత, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, ఎస్. రంగనాథ్, జాఫర్ హుస్సేన్, నెమలి ధనలక్ష్మి, కొక్కు సరిత, పింకీ లోదు, రెహనా, ఖమ్మంపాటీ రేణుక, లాల్ సింగ్, దేరంగుల పోషం, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్, మీర్జా బెగ్, నీలం రాజశేఖర్, నారపాక వసంతరావు, సన రాజేష్, బిబి, నూర్జాన్, మౌనిక, ములుగుడు ఉపేందర్ రావు, వంగ సునీల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనియా గాంధీపుట్టినరోజు వేడుకలు





**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ఏఐసిసి అధ్యక్షురాలు, యుపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ 79వ పుట్టినరోజు వేడుకలను మంగళవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునితరావు ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో జెకె కాలనీలోని కార్మికవాడల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం జన్మదిన కేకును కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, చోటి బీ, సీత, అనిత, మాణిక్యమ్మ, లావణ్య, విజయలక్ష్మి, సుగుణ, సాంబలక్ష్మి, సన, సోని, శైను తదితరులు పాల్గొన్నారు.

## కోరం సీతారాములు కు బి ఆర్ ఎస్ పాత కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు



**గుండాల ప్రజా జ్యోతి 9.** గుండాల గ్రామపంచాయతీలో న్యూ డెమోక్రసీ బలపరిచిన కోరం సీతారాములకు బి ఆర్ ఎస్ పాత కాంగ్రెస్ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు మంగళవారం మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు ప్రకటించారు గుండాల గ్రామ పంచాయితీ అభ్యర్థిగా కోరన్ సీతారాములకు పూర్తి మద్దతు తెలపడమే గాక తమ పార్టీల తరపున ప్రచార నిర్వహిస్తామని టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ పాత కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసం పాపారావు అన్నారు ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ అభ్యర్థి కోరం సీతారాములు మాట్లాడుతూ రెండో సారి తన అభ్యర్థిగా పార్టీ నిలబెట్టడం నే గాక టిఆర్ఎస్ పాత కాంగ్రెస్ పార్టీలు తమకు మద్దతు తెలపడం సంతోషకరమని మద్దతు తెలపడమే గాక తన గెలుపు కోసం ప్రచారం చేస్తామని ప్రకటించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తిరుగొల్లూరి రాము అజ్జు గడ్డం వీరన్న పెంబోయిన సుధాకర్ కాంగ్రెస్ నాయకులు పొంబోయిన హరినాథ్ సుదర్శన్ రమేష్ ఈసం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి ద్రోహంచేస్తే సహించం

- రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య





**చర్ల, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులపై భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమావేశంలో పొదెం వీరయ్య మాట్లాడుతూ చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న పరిస్థితులు బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి సమిష్టి నిర్ణయం తీసుకొని గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లలో పాల్గొన్న నాయకులు కొంతమంది మరుసటినాడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వటం సరైన పద్ధతి కాదు అని అన్నారు. కొంతమంది కాంగ్రెస్ కి వ్యతిరేకంగా పనిచేస్తూ చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేయాలని ఉద్దేశంతో ఉన్నారని ఇసుక ర్యాంపులతో అక్రమంగా సంపాదించిన డబ్బుతో పెత్తనం చెలాయించాలని చూస్తున్నారని అటువంటి వారి ఆటలు సాగవని ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా కాంగ్రెస్ పార్టీని ఎవరు ఏమీ చేయలేరని అన్నారు. నిజమైన కాంగ్రెస్ వాదులు ఎవరూ అలాంటి చర్యలకు పాల్పడరని ఎవరైతే కాంగ్రెస్ పార్టీలో ఉండి ఇతర పార్టీ అభ్యర్థికి మద్దతిస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ కాంగ్రెస్ నాయకులు బలపరిచారని చెపుతున్నారో వారందరినీ చర్ల మండలంలో ఉన్న 26 పంచాయతీల్లో ఉన్న కాంగ్రెస్ వాదులు అందరూ తరిమి కొట్టాలని అన్నారు. త్వరలోనే ఎవరైతే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకమైన కార్యక్రమాలు చేపడుతున్నారో వారందరినీ సస్పెండ్ చేసే విధంగా పార్టీ అధ్యక్షురాలికి తెలియచేసి చర్యలు తీసుకునే విధంగా చూస్తానని అన్నారు. చర్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన పూజారి సామ్రాజ్యాన్ని మండలంలో ఉన్న కాంగ్రెస్ వాదులు మండల ప్రజలందరూ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అభివృద్ధి కార్యక్రమాలు కూడా సత్వరం మొదలు అవుతాయని అన్నారు . తదనంతరం పొదెం వీరయ్య మండలంలోని ప్రజల వద్దకు ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చర్ల మేజర్ సర్పంచ్ అభ్యర్థి పూజారి సామ్రాజ్యానికి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ క్రమంలో చర్ల, లింగాపురం, మొగాళ్లపల్లి, సి.కత్తిగూడెం, కొయ్యూరు, సుబ్బంపేట, కలివేరు గ్రామ పంచాయతీలలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, అభ్యర్థుల గుర్తులతో కూడిన బ్యాలెట్ నమూనాలను ఇంటింటా పంపిణీ చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవు

- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:** ఈనెల 14 న జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో పాల్వంచ మండలంలో కాంగ్రెస్ సిపిఐ పార్టీల మధ్య ఎలాంటి పొత్తులు లేవని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో పాల్వంచ మండల ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది, ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు ఎలాంటి పొత్తులు లేకుండా స్వంతంగా పార్టీ నిలబెట్టిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినాయకుల ఫోటోలు కానీ, పార్టీ వ్యక్తులను ప్రచారంలో వాడుకుంటే కార్యకర్తలు తమ దృష్టికి తీసుకురావాలని, పార్టీ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని కొత్వాల హెచ్చరించారు.కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేసే పంచాయతీల్లో రెబల్ అభ్యర్థులు ఎవరైనా పోటీలో ఉంటే వారిపై అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని తీవ్రంగా హెచ్చరించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలే జానకి రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఉండేటి శాంతి వర్ధన్, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, వాసమల్ల సుందర్రావు, డిష్ నాగేశ్వరరావు, భాషబోయిన అశోక్, కీసర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ అభ్యర్థి బానోత్ సదర్ లాల్ విస్తృతంగా ప్రచారం

- పంచాయతీలో డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తానని
- సర్పంచ్ అభ్యర్థి భానోత్ సదర్ లాల్ ...హామీ








**అశ్వాపురం, డిసెంబర్ 9,ప్రజాజ్యోతి :** అశ్వాపురం పంచాయతీలో విస్తృతంగా ప్రచారం చేస్తూ సర్పంచ్ అభ్యర్థి బానోత్ సదర్ లాల్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రైనేజీ సమస్య అని సర్పంచిగా మీ యొక్క అమూల్యమైన ఓటు నాకు వేసి నన్ను గెలిపిస్తే గెలిచిన వెంటనె డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తామని తెలుగుదేశం పార్టీ బలపరిచిన అశ్వాపురం సర్పంచ్ అభ్యర్థి బానోత్ సదర్ లాల్ అన్నారు.గ్రామంలో ఉన్న అన్ని డ్రైనేజీ సమస్యలను దశల వారీగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇస్తున్నారు.పాత,మూసుకుపోయిన లేదా పాడైన డ్రైనేజీలను పునరుద్ధరించి, అవసరమైన చోట కొత్త డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయబడతాయి.గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు వంటి ప్రజావసతి ప్రాంతాల్లో నీటి నిల్వలు ఉండకుండా శాశ్వత విధానాలను అమలు చేస్తానని,డ్రైనేజీ శుభ్రపరిచే పనులు నిత్యం పర్యవేక్షణలో నిర్వహించబడే విధంగావర్షాకాలానికి ముందుగా ప్రత్యేక డ్రైనేజీ శుభ్రత కార్యక్రమాలు చేపట్టి, వరద ప్రాంతాలలో తక్షణ ప్రతిస్పందన బృందాలను సిద్ధం చేస్తాను శుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన గ్రామం అనే లక్ష్యంతో గ్రామ ప్రజలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తానని,పనుల పారదర్శకత కోసం గ్రామ సభల్లో పురోగతిని నిరంతరం నివేదిస్తానని అన్నారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా ఈ సమస్యను అత్యంత ప్రాధాన్యంతో అమలు చేస్తామనే నిబద్ధతను సర్పంచ్ హామీ ఇచ్చారు.గ్రామ ప్రజలైన మీరు నన్ను ఆశీర్వదించి టిడిపి బలపరుస్తున్న కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బానోత్ సదర్ లాల్ సీరియల్ నెంబర్ 4 లోని ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు ప్రచారం చేశారు.

## ఆక్రమణ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు

- అడ్డుకున్న రెవెన్యూ, సింగరేణి అధికారులు





**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 9 – ప్రజాజ్యోతి :** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డ్ గంగాబిషన్ బస్తి అంగన్వాడి సెంటర్ ప్రాంతంలో సింగరేణి రైల్వే డిపార్ట్మెంట్ లకు సంబంధించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని సమాచారం తెలుసుకున్న సింగరేణి ఎస్టేట్ విభాగము, కొత్తగూడెం రెవెన్యూ డిపార్ట్మెంట్ అధికారులు మంగళవారం నిర్మాణాలను అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేస్తున్న స్థలం రైల్వే సింగరేణి సంస్థకు సంబంధించినదని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని తెలిపారు నిర్మాణం చేస్తున్నవారు వారి వద్దనున్న సంబంధిత డాక్యుమెంట్స్ తీసుకొని కార్యాలయమునకు రావాలని సూచించారు. అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.సింగరేణి ఎస్టేట్ డిపార్ట్మెంట్, సర్వేష్ రెవెన్యూ ఆర్,ఐ,లు సూర్యనారాయణ, గణపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## మూగబోయిన మైకులు



**చర్ల, డిసెంబర్ 09: (ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో ఎన్నికల్లో ప్రచార పర్వం మంగళవారం ముగిసింది. ఎన్నికల షెడ్యూల్ మొదలైనప్పటి నుంచి హోరెత్తిన ప్రచారం మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. డిసెంబర్ 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అందరి దృష్టి ఇప్పుడు పోలింగ్పైనే ఉంది. నేతలందరూ చివరి నిమిషం వరకూ సర్వశక్తులను ఒడ్డి ప్రచారం చేశారు. గల్లీలన్నీ ప్రచార రథాలతో, పార్టీల పాటలతో, నేతల ప్రసంగాలతో మారుమోగిపోగా ప్రచారం సమయం ఐదు గంటలతో ముగిసిపోవటంతో ఒక్కసారిగా ప్రశాంతంగా మారిపోయాయి. ప్రచారానికి తెరపడటంతో ఎన్నికల పర్వం కీలక ఘట్టానికి చేరుకుంది. డిసెంబర్ 11న జరుగనున్న పోలింగ్ కోసం ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తున్నారు. చర్ల మండలంలో నెలకొన్న రాజకీయ పరిణామాలు చర్ల మేజర్ సర్పంచ్ అభ్యర్థి ఎవరు అని మండల వాసులు ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు.పోలింగ్ నేపథ్యంలో పోలీస్ లు భద్రత కట్టుదిట్టం చేశారు మరిన్ని ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. మండలంలోని రాజకీయ పార్టీలన్నీ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లుగా గెలిపించవలసిందిగా ఓటర్లను అభ్యర్థించి గెలిచే విధంగా ప్రచారహోరుని కొనసాగించారు .

## పూర్తిస్థాయిలో ఎన్నికల సామాగ్రి పంపిణీకి సిద్ధం

- ఐదు గంటలకు ముగిసిన ఎన్నికల ప్రచారం
- జిల్లా ఎన్నికల సహాయ అధికారి సంకీర్త్





**పినపాక,డిసెంబర్ 09(ప్రజాజ్యోతి ):** ఎన్నికల ప్రచారం ఐదు గంటలకు ముగిసిందని , ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల సహాయ అధికారి సంకీర్త్ తెలియజేశారు. మంగళవారం ఆయన ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్నికల సామాగ్రి పూర్తిస్థాయిలో పంపిణీ చేయడానికి పినపాక జూనియర్ కళాశాల వద్ద కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల కేంద్రాల వద్ద పూర్తిస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సమస్యత్మకంగా గుర్తించిన కేంద్రాల వద్ద అధికంగా బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. అల్లర్లు కావాలని సృష్టించిన చట్టపరమైన కేసులు తప్పవని హెచ్చరించారు.

## పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన యువకునికి 10. సంవత్సరాల జైలు శిక్ష

**గుండాల. ప్రజా జ్యోతి. 9.** పెళ్లి చేసుకుంటానని ప్రేమించి మోసం చేసిన కేసులో యువకునికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష పడినట్లు గుండాల సీఐ లోడిగా రవీందర్ తెలిపారు గుండాల గ్రామానికి చెందిన ఒక మహిళ 2023 సంవత్సరంలో గుండాల గ్రామానికి చెందిన జవాజి జోషి కిరణ్ ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేశాడని గుండాలపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని సిఐ తెలిపారు కేసును దర్యాప్తు చేసి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయడం జరిగిందని దీంతో కొత్తగూడెం ప్రిన్సిపల్ సెషన్స్ జిల్లా కోర్టు సాక్షిలను విచారించిన అనంతరం మంగళవారం ప్రిన్సిపల్ సెషన్ జడ్జి పి వసంత్ జవ్వాజి జోష్ కిరణ్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష 7వేల రూపాయల జరిమానా విధించారని సిఐ తెలిపారు జవ్వాజి జోషి కిరణ్ ను ఖమ్మం జిల్లా సబ్ జైలుకు తరలించినట్లు సీఐ రవీందర్ తెలిపారు.

# కొత్తగూడెం ఏరియాలో 56వ వార్షిక భద్రత పక్షోత్సవాలు





**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 9 ప్రజాజ్యోతి:** 56వ వార్షిక భద్రత వారోత్సవాల సందర్భంగా జి.వి.టి.సి (సామూహిక వృత్తి శిక్షణ కేంద్రం), కొత్తగూడెం ఏరియాలో మంగళవారం భద్రత వారోత్సవ కార్యక్రమం జరిగినది దీనిలో భాగంగా భద్రత వారోత్సవాల తనిఖీ బృందం ను ఆహ్వానించడం జరిగినది. వార్షిక భద్రత వారోత్సవాల సందర్భముగా ముందుగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎం.వి నరసింహ రావు మరియు వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి, ఎస్.ఓ.టు జిఎం కొత్తగూడెం ఏరియా సభ్యులు వి.వి. మధుకర్ డిజిఎం (ఎస్ఎంఎంసి), వి. వెంకటరాజు డివైఎస్ఈ (ఈ&ఎం), జి.వి.టి.సి (సామూహిక వృత్తి శిక్షణ కేంద్రం) మేనేజర్ జి లక్ష్మణ్, జి.వి.టి.సి కార్యాలయం సిబ్బంది, శిక్షణ కొరకు వచ్చిన ఉద్యోగులు అప్రెంటిస్ సిబ్బంది అందరితో కలసి రక్షణ ప్రతిజ్ఞ చేశారు. రక్షణ ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా కళాబృందం వారు భూగర్భ గనిలో పనితీరును వివరించేలా చిరు నాటికను ప్రదర్శించి ఉద్యోగస్తులకు రక్షణ సూత్రాలను మరోమారు గుర్తు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ ఎం.వి. నరసింహ రావు, వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జి.వి. కోటి రెడ్డి మాట్లాడుతూ... సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతను చేయాలని వారి యొక్క ముఖ్య ఉద్దేశమని జీరో హాం తో బొగ్గు ఉత్పత్తి చేయాలని వారు వారి యొక్క ప్రతి సమావేశంలో మరియు మాటలలో తెలియజేస్తూ ఉంటారని అన్నారు. ఈరోజు ఈ భద్రత వారోత్సవాలలో భాగంగా భూగర్భ గనిలో మరియు ఉపరితల గనులలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణకు ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తూ వారు పనిచేసేటప్పుడు పని మీదే ధ్యాస ఉంచినట్లయితే ఎలాంటి యాక్సిడెంట్లు అవ్వకుండా చూసుకోవచ్చని, ప్రతి ఒక్క ఉద్యోగి వారికి కేటాయించిన పని స్థలాల్లో భద్రతతోని పని చేసినట్లయితే సింగరేణిలో జీరో పర్సెంట్ యాక్సిడెంట్ గా మనం ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుందని, అలాగే ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్ నీ పక్కన పెట్టి మనకు కేటాయించిన పనిని పూర్తి చేసినచో ఎలాంటి ప్రమాదాలు జరగవని, అలాగే బైక్ మీద వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు వార్షిక భద్రత వారోత్సవాల కన్వీనర్ జిఎం జి.వి. కోటి రెడ్డి, సభ్యులు వి.వి. మధుకర్, వి. వెంకటరాజు, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం. వెంకటేశ్వర రావు, జీవిటిసి మేనేజర్ జి లక్ష్మణ్, జివిటిసి అధికారి కే. చంద్రశేఖర్ ఇతర అధికారులు, జివిటిసి శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, అప్రెంటిషిప్ అభ్యర్థులు పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్క్ షాప్ ను సందర్శించిన ఇన్స్పెక్షన్ టీం



**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 9 – ప్రజాజ్యోతి:** సింగరేణి 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆరుగురు సభ్యులతో కూడిన ఇన్స్పెక్షన్ టీం సెంట్రల్ వర్క్ షాప్ ను సందర్శించారు. ఈ ఇన్స్పెక్షన్ టీం కు జీఎం ట్రాన్స్పోర్ట్ రామనాథం కన్వీనర్ గా వ్యవహరించగ విజయ్ కుమార్ ( మెడికల్ సూపరింటెండెంట్ మెయిన్ హాస్పిటల్), ఈగ కృష్ణ రెడ్డి ఎస్ఈ (ఈ&ఎం), జి. దామోదర్ ఎస్ఈ (ఈ&ఎం), కె సుధాకర్ ఫోర్మెన్, జి నాగ సాయి సందీప్ ఫోర్మెన్ సభ్యులుగా వ్యవహరించారు. జనరల్ మేనేజర్ (ఈ & ఎం) సెంట్రల్ వర్క్ షాప్ దామోదర్ రావు 56వ వార్షిక రక్షణ పక్షోత్సవాల్లో పురస్కరించుకొని మొదట రక్షణ పతాకాన్ని ఆవిష్కరించారు. తరువాత సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగులు వేమన చారి బృందం తో రక్షణ పై అవగాహనా తెలియచేస్తూ ఒక నాటిక ను ప్రదర్శించారు. అప్రెంటిస్ లు ఈ రక్షణ ఉత్సవాలను సాంస్కృతిక నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమములో జి.ఉమా మహేశ్వర్ రావు ఎస్ఈ (ఈ & ఎం) సెంట్రల్ వర్క్ షాప్, కె వేలద్రి ఎస్ఈ (ఈ & ఎం) 132 కేవీ సబ్ స్టేషన్, ఏఐటియూసీ పిట్ సెక్రటరి, నరేష్, ఐఎన్టియూసీ పిట్ సెక్రటరి కె. పరమేష్, అధికారులు, ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్య య పరిమితులు రోజువారి ఖర్చులు నమోదు చేయాలి

- ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య



**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయాల పర్యవేక్షణ కోసం ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లావణ్య పోటీ అభ్యర్థులతో మంగళవారం సమావేశం నిర్వహించారు.ఆమె ఎన్నికల వ్యయ పరిమితులు, ఖర్చుల నమోదు విధానం, రోజువారీ ఖర్చుల వివరాలు ఎన్నికల అధికారులకు సమర్పించాల్సిన ప్రక్రియలపై అభ్యర్థులకు వివరంగా సూచనలు చేశారు. ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటించాలని, ఏ విధమైన అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని అప్రమత్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక పోరు బరిలో వీరు

**గుండాల ప్రజా జ్యోతి. 9.** ఈనెల 17నజరగనున్న పంచాయితీ ఎన్నికల పోరు బరిలో 39 మంది అభ్యర్థులు వివిధ పార్టీల నుండి పోటీలో ఉన్నారు గుండాల మండలంలో 11 గ్రామపంచాయతీలు ఉండగా మామ కన్ను దామర తోగు ఏకగ్రీవం కావడంతో తొమ్మిది గ్రామపంచాయతీలలో 39 మంది అభ్యర్థులు పోటీ పడనున్నారు గుండాల గ్రామపంచాయతీ నుండి న్యూ డెమోక్రసీ అభ్యర్థి కోరం సీతారాములు కాంగ్రెస్ అభ్యర్థి వాంకులు బికోజి మాస్ లైన్ అభ్యర్థి ఈసం శంకర్ బిజెపి అభ్యర్థి సోలం సతీష్ బరిలో ఉండగా ముత్తాపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి ఎట్టి సుశీల న్యూ డెమోక్రసీ అభ్యర్థి పూణెం సౌజన్య మాస్ లైన్ అభ్యర్థి పూనమ్ రమాదేవి టిఆర్ఎస్ అభ్యర్థి మోకలి శ్రీదేవి ఆదివాసి సంక్షేమ పరిషత్ అభ్యర్థి కల్తీ రాధా బరిలో ఉన్నారు సాయనపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి కల్తీ కృష్ణవేణ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మల్లెల సుమలత ఆదివాసి సంక్షేమ పరిషత్ అభ్యర్థి కల్తీ కమల సిపిఐ అభ్యర్థి కల్తీ సంధ్యారాణి టిడిపి అభ్యర్థి ఓకే కోటమ్మబరిలో ఉన్నారు కాచన పల్లి గ్రామపంచాయతీ లో న్యూ డెమోక్రసీ అభ్యర్థి జర్పుల కిషన్ కాంగ్రెస్ అభ్యర్థి బోడ వెంకట్రావు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బుర్ర కళ్యాణి బరిలో ఉండగా పడుకొని గూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఈసం సంజీవరావు న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా పర్షక రవి మాస్ లైన్ అభ్యర్థిగా కొట్టెం కృష్ణయ్య బరిలో ఉన్నారు శెట్టిపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఢిల్లీ వసంతరావు న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా ఇర్ప రాజేష్ టిఆర్ఎస్ అభ్యర్థిగా సుధాకర్ బరిలో ఉన్నారు షమ్మిని గూడెం గ్రామపంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశోద న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థి అశ్విని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మీకాంతం బరిలో ఉన్నారు రోల్లగడ్డ గ్రామపంచాయతీలో న్యూ డెమోక్రసీ అభ్యర్థిగా విజయ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిగా మంగమ్మ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా లింగగూడెం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిగా కొంజా కృష్ణ నడుము కసి అభ్యర్థిగా పాయం ఎల్లయ్య టిఆర్ఎస్ అభ్యర్థిగా కుంజ సుధాకర్ తుడుం దెబ్బ అభ్యర్థిగా చింత వెంకటేశ్వర్లు బరిలో ఉన్నారు.

## నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లతో అభ్యర్థుల ప్రచారం

- జిఎస్ పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ



**చర్ల, డిసెంబర్ 09: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం నకిలీ ఎస్టీ సర్టిఫికెట్ తో అభ్యర్థులు పంచాయితీ ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారని జిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ పత్రికా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా మా ఆయన మాట్లాడుతూ చర్ల మండలంలో మేజర్ గ్రామపంచాయతీలో స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ పార్టీల సర్పంచ్ అభ్యర్థులు వార్డు మెంబర్లు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్లతో నామినేషన్ వేసి గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారని అలాంటి నకిలీ ఎస్టీ అభ్యర్థులకు ఓటు వేయకుండా నిరోధించాలని పాయం సత్యనారాయణ ప్రజలకు పిలుపునిచ్చారు. చర్ల మేజర్ పంచాయతీ ,మొగలపల్లి పంచాయతీ, కేశవపురం పంచాయతీలలో నకిలీ ఎస్టీ బోగస్ సర్టిఫికెట్స్ తో సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారని గిరిజనేతరులను పెళ్లి చేసుకొని చలామణి అవుతూ రాజ్యాంగబద్ధమైన ఎస్టీ రిజర్వేషన్ అనుభవించడానికి కుయుక్తులు పన్నుతున్న వారిపై త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకొని వారి యొక్క వంశ వృక్ష సమాచారం సేకరించి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసి జిల్లా కలెక్టర్ కోర్టు డి ఎల్ ఎస్ సి లో కేసు వేస్తామని అన్నారు. చర్ల పంచాయతీ ప్రజలు , కేశవపురం గ్రామపంచాయతీ ప్రజలు ఎస్టీ బోగస్ సర్టిఫికెట్ తో ఓట్లు వేయాలని ప్రజల దగ్గరకు వస్తున్న అభ్యర్థులను ముఖ్యంగా చదువుకున్న ఆదివాసి యువత గమనించి తిప్పి కొట్టాలని అన్నారు.

## మండల అభివృద్ధి నా భాద్యత

- బీజేపీ సర్పంచ్ అభ్యర్థి. బోడిక సందీప్



**చర్ల, డిసెంబర్ ం9: (ప్రజా జ్యోతి ) :** చర్ల మండలంలో మంగళవారం తేగడ పంచాయతీ పరిధిలో ఉన్న తేగడ. మేడువాయి. జంగాలపల్లి. రాజీవనగర్. కాలనీ. వార్డుల్లో తేగడ బీజేపీ సర్పంచ్ అభ్యర్థి. బోడిక సందీప్ ఓటర్లను కలిసి తన ఎన్నికల గుర్తు బ్యాట్ పై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు .ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో నిర్లక్ష్యం వహించిన కనీస వసతులు పారిశుధ్య పనులు. డ్రైనేజీ.వీధి దీపాలు. మంచినీళ్లు సరఫరా వంటి సమస్యలు పరిష్కరించి ఖచ్చితంగా అమలు చేస్తామని అన్నారు.పంచాయతీ నిధులు ఉపయోగించి గ్రామాల అభివృద్ధి కృషి చేస్తామన్నారు.నిజాయితీ గా కష్ట పడి పనిచేసే యువతరాన్ని ఎన్నుకొంటే పంచాయతీ బాగుపడుతుందాన్నారు. ఓటర్లు విజ్ఞత తో ఆలోచించి ఈసారి ఎన్నికలలో తమకు పట్టం కట్టాలన్నారు. తమ అభ్యర్థి బోడిక సందీప్ గుర్తు బ్యాట్ పై తమ అమూల్య మైన ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారపు శ్రీనివాసచారి.చుక్కశివ. పర్సిక వినయ్. తోట రాము. ఎస్ . రాజు. న.బీమా. ఏలే శ్రీను. పాల్గొన్నారు.

## ప్రజల దశాబ్దకాల కోరిక నెరవేర్చిన సోనియా గాంధీ



**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రజల దశాబ్దకాల కోరికను సోనియా గాంధీ నెరవేర్చారని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కాంగ్రెస్ అగ్రనేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం సోనియా గాంధీ కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ వైస్ యంపిపి మండల రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, నాయకులు ఎండి జాఫర్, చిన్న శీను, కమల్ కోరి, సైదా మియా, వెంకన్న, వచ్చా వెంకన్న, ఇమామ్, పింగళి నరేష్, రామకృష్ణ, సాతిల్ల యాదగిరి, సలీం, చెంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

- మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి



**చర్ల,డిసెంబర్ 09:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సర్పంచ్, వార్డు స్థానాలకు పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రజలకు పిలుపునిచ్చారు. కుర్నపల్లి, బోదనెల్లి గ్రామ పంచాయతీల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ పోరాటాల వల్ల చర్ల మండలంలో రోడ్లు,పోడు భూములు , భూమి పట్టాలు , ఇంటి స్థలాలు సాధించామని చెప్పారు.భూమి కోసం, భుక్తి కోసం పోరాడినటువంటి సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం ఎమ్మెల్యేలు కుంజ బొజ్జి, సున్నం రాజయ్య వేయించిన రోడ్లు తప్ప ఎవరూ ఏ అభివృద్ధి చేయలేదన్నారు. నీతివంతమైన పాలన కోసం సిపిఎం పార్టీని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మాచారి,రేపాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, మాజీ సర్పంచ్ సోడి నాగేశ్వరరావు,కుంజ రాజబాబు,కొమరం దర్మయ్య,జగపతి, ఇర్ప సత్యం తదితరులు పాల్గొన్నారు.

## 2 పంచాయతీలు ఏకగ్రీవం





**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** మండలంలో జరగనున్న 3వ విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం నామినేషన్ల ఉపసంహారణ అనంతరం 2 పంచాయతీ ఏకగ్రీవం అయ్యాయి. ధనియాల పాడు పంచాయతీలో సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన సనప సావిత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే పంచాయతీలో ఉప సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన అంగోత్ ఆంజనేయులు ను 8 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని సుభాష్‌నగర్ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ వల్లాల మంగమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పంచాయతీలో 12 వార్డులకు గాను 11 వార్డులు ఏకగ్రీవం కాగా, 8వ వార్డులో ఇరువురు పోటీలో ఉండడంతో ఎన్నిక అనివార్యమైంది. కాగా 29 పంచాయతీలలో ఇద్దరు సర్పంచ్ లు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 27 గ్రామపంచాయతీలలో 91 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అదేవిదంగా 29 పంచాయతీలలో 274 వార్డు సభ్యులలో 557 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.

## కక్షిదారుల కొరకు త్రాగు నీరు ఏర్పాటు



**ఇల్లందు, డిసెంబర్ 9, ప్రజా జ్యోతి :** ఇల్లందు కోర్టు ఆవరణలో ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కక్షిదారుల కొరకు త్రాగు నీటిని ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షదారుల కొరకు త్రాగునీటిని ఏర్పాటు చేయడం సంతోషకరమని, సుదూర ప్రాంతాల నుంచి కోర్టు వచ్చే కక్షిదారులకు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నార న్నారు. ముఖ్యంగా త్రాగునీరు లేక వయోవృద్ధులైన కక్షిదారులు, కక్షిదారుల వెంట వచ్చే పిల్లలకు దాహార్తి తీర్చడానికి ఎంతో ఉపయోగపడుతుందని, మున్ముందు ఇలాంటి మౌలిక సదుపాయాలు కక్షిదారుల కోసం ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు దంతాల ఆనంద్, ఎస్. వెంకటేశ్వర్లు, పి. బాలకృష్ణ, బి. ఊర్మిళ, జూనియర్ న్యాయవాదులు పి. ధనంజయరావు, భరత్, పూజ, కోర్టు, పోలీస్ సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు నైపుణ్యం శిక్షణ




**చర్ల, డిసెంబర్ 09(ప్రజా జ్యోతి ):** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ లో పునరావాసం ద్వారా జనజీవన స్రవంతిలోకి చేరిన మావోయిస్టులు ఇప్పుడు ఆయుధాల వైపు మాత్రమే కాకుండా మెరుగైన భవిష్యత్తు, విద్య ఉపాధి వైపు కూడా అడుగులు వేస్తున్నారు. బీజాపూర్ జిల్లాలో పునరావాసం నైపుణ్యాల అభివృద్ధి కార్యక్రమం కింద, లొంగిపోయిన మావోయిస్టులకు ట్రాక్టర్ డ్రైవింగ్, కుట్టుపని, తోటపని పశుపోషణ వంటి వివిధ సాంకేతిక స్వయం ఉపాధి ఆధారిత శిక్షణను అందిస్తున్నారు. ఈ ప్రయత్నం వారిని స్వావలంబన, సామాజికంగా గౌరవనీయమైన ఆర్థికంగా సాధికారత సాధించే దిశగా ఒక ప్రధాన అడుగుగా నిరూపించబడుతోంది. ఈ సందర్భంలో మంగళవారం లొంగిపోయిన మావోయిస్టు లను బీజాపూర్ లోని సెంట్రల్ లైబ్రరీ పర్యటనకు తీసుకెళ్లారు. అక్కడ వారికి పుస్తకాలు చదివే అలవాటు, ప్రపంచ జ్ఞానం వైపు మొగ్గు, మ్యాప్ అధ్యయనం అంతరిక్ష శాస్త్రానికి సంబంధించిన ఆసక్తికరమైన సమాచారాన్ని నేర్పించారు. టెలిస్కోప్ ద్వారా చంద్రు డు, నక్షత్రాలు గ్రహాలను పరిశీలించడానికి వారిని అనుమతించడం ద్వారా వారికి కొత్త సైన్స్ ప్రపంచానికి పరిచయం చేశారు.ఈ ప్రత్యేకమైన అనుభవం అందరి జీవితాలను మెరుగుపరచడానికి ఉత్సుకత, ఉత్సాహం నూతన శక్తిని నింపింది. లొంగిపోయిన నక్సలైట్లందరూ పర్యటనలో చాలా సంతోషంగా కనిపించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వినీత్ కుమార్ సాహు, బీజాపూర్ పునరావాస కేంద్రం డైరెక్టర్ గౌరవ్ పాండే పాల్గొన్నారు. వారు ఉజ్వల భవిష్యత్తును కోరుకుంటూ వారితో సంభాషించారు.పునరావాస కార్యక్రమం ఉపాధి నైపుణ్యాలను అందించడమే కాకుండా, మానసిక, సామాజిక మేధో వికాసంపై కూడా సమానంగా దృష్టి పెడుతుంది, తద్వారా వారు తమ కొత్త జీవితాల్లో స్థిరపడగలరు అని అధికారులు అన్నారు.ఆయుధాలను వదులుకుని సమాజం కుటుంబం కోసం జీవించాలని నిర్ణయించుకున్న ఈ సహచరులుద్వేషం ,హింస జీవితాలను మార్చవని నేడు నిరూపిస్తున్నారు. జ్ఞానం, నైపుణ్యాలు అవకాశాలు మాత్రమే కొత్త దిశను అందిస్తాయి. లొంగిపోయిన ప్రతి వ్యక్తి సంతోషంగా, సురక్షితంగా గౌరవప్రదంగా జీవించగలిగేలా పునరావాసం కోసం తమ నిరంతర ప్రయత్నాలను కొనసాగించాలనే తమ సంకల్పాన్ని జిల్లా యంత్రాంగం పోలీసు శాఖ పునరుద్ఘాటించాయి.ఈ కార్యక్రమం బీజాపూర్‌లో శాంతి, అభివృద్ధి నమ్మకానికి కొత్త దిశానిర్దేశం చేస్తోంది. జనజీవన స్రవంతిలోకి తిరిగి రావడం ద్వారా తమ జీవితాలను మార్చుకున్న వారికి ప్రోత్సాహం మద్దతు లభిస్తుందని అధికారులు అన్నారు .

## దమ్మపేట భవిష్యత్తు కోసం దారా రోహిణి ఒక్కటే నిర్ణయం!

- దమ్మపేటలో దారా రోహిణి విజయానికి పసుపు,ఎరుపు గులాబీ ఐక్యం!
- ఉమ్మడి అభ్యర్థి దారా రోహిణి గెలుపుకు టీడీపీ పూర్తి మద్దతు - కట్రం స్వామి దొర






**దమ్మపేట, డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి):** దమ్మపేటకు అభివృద్ధి దిక్సూచి కావాల్సిన నాయకత్వం దారా రోహిణిదేనని నమ్ముతూ,ఆమె ఘన విజయానికి టీడీపీ, సీపీఐ (ఎం), బీఆర్ ఎస్ పార్టీలు ఐక్యంగా ముందుకు వచ్చాయి. ఉమ్మడి అభ్యర్థి గా బలపరిచిన దారా రోహిణి గెలుపు దమ్మపేట ప్రజల ఆశయ విజయం అవుతుందని తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కట్రం స్వామి దొర ప్రకటించారు.మంగళవారం నాడు దివంగత టీడీపీ నాయకులు నాయుడు చెన్నారావు నివాసంలో జరిగిన స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం విశేష స్పందనను రాబట్టింది. గ్రామం మొత్తం ఒకే వేదికపై ఐక్యమై ఉన్న దృశ్యం అక్కడ కనిపించింది.ఈ సందర్భంగా స్వామి దొర మాట్లాడుతూదమ్మపేట అభివృద్ధికి 'ఉంగరం' గుర్తు గెలవాలి. ఇది ఒక సాధారణ ఎన్నిక కాదు...దమ్మపేట భవిష్యత్తుకు దారితీసే నిర్ణయాత్మక ఎన్నిక. టీడీపీ, సీపీఐ(ఎం), బీఆర్ ఎస్ కలిసి ప్రజల కోసం చేసిన ఈ ఐక్య నిర్ణయాన్ని ప్రతి ఓటరు గౌరవించి శ్రీమతి దారా రోహిణి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నాను, సర్పంచ్ అభ్యర్థి దారా రోహిణి తో పాటు 14 వార్డుల అభ్యర్థులందరినీ గెలిపించడం ద్వారా దమ్మపేటకు సమగ్ర అభివృద్ధి పునాది వేయాలి. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఉంగరం గుర్తు ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలి" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండీ వలీపాషా, నాయకులు నాయుడు వీరస్వామి, నాయుడు బాబురావు, నార్లపాటి శ్రీను, పొదిలి కృష్ణ, దొక్కా ప్రకాశ్, వల్లూరి వెంకటేష్, ఉయ్యాల లక్ష్మీ నారాయణ, సున్నం శ్రీను, భవాని కృష్ణ, రజినీ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: డీఎస్పీ సతీష్ కుమార్




**ములకలపల్లి, డిసెంబర్ 09, ప్రజాజ్యోతి:** ఎన్నికల నియమావళి ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ హెచ్చరించారు.మండలంలోని జగన్నాథపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఎస్సై మధు ప్రసాద్ ఆధ్వర్యంలో అన్ని పార్టీల అభ్యర్థులు, ప్రధాన కార్యకర్తలు, ప్రజలకు ఎన్నికల నియావళి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకసారి ఎన్నికల కేసుల్లో ఇరుక్కుంటే తర్వాతి ప్రతి ఎన్నికలో కూడా సమస్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత గొప్ప అవకాశం అని, దీనిని శాంతియుత వాతావరణంలో వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అధికారులు, పోలీసులతో అందరూ గౌరవంగా వ్యవహరించాల ని కోరారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం ప్రచారం చేసినా, ఇతరులపై అబద్ధపు ప్రచారం చేసినా, సమూహాలుగా చేరి వివాదాలకు కారణమై నా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. చిన్న చిన్న విషయాల వల్ల బంధువులతో, స్నేహితులతో విభేదాలు పెట్టుకోకుండా ప్రశాంత వాతావరణం లో ఎన్నికలు జరిగేలా సహరించాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# సమగ్ర వైద్యం.. సమీప సేవలు

- సింగరేణి ఆసుపత్రి సేవల్లో మెరుగుదల
- ఆధునిక వసతులతో ముందడుగు
- చేరువలోనే నిపుణుల వైద్య శిబిరాలు
- పది రోజుల్లో అందుబాటులోకి క్యాత్ ల్యాబ్ సేవలు
- గ్రీన్ ఎనర్జీ దిశగా సింగరేణి ప్రధాన ఆసుపత్రి
- హాస్పిటల్స్ బలోపేతానికి యాజమాన్య సహకారం అభినందనీయం
- ప్రజాజ్యోతితో సీఎంఓ డా. కిరణ్ రాజ్



**సింగరేణి ప్రతినిధి, డిసెంబర్ 8, (ప్రజాజ్యోతి) :** సింగరేణియుల చేరువులోనే నాణ్యమైన వైద్యం అందించేందుకు యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోందని సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. కిరణ్ రాజ్ చెప్పారు. కార్మికులు, ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర వైద్య సేవలు పొందేలా ప్రధాన ఆసుపత్రి నుంచి ఏరియా స్థాయి వరకు మొత్తం ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. సోమవారం ప్రజాజ్యోతితో ప్రత్యేకంగా ముచ్చటించిన ఆయన, ఆసుపత్రుల నిర్వహణ, సేవల మెరుగుదలపై పలు కీలక అంశాలను వివరించారు. వైద్య సేవల అవసరాలకు అనుగుణంగా పర్మినెంట్ వైద్య నిపుణుల నియామకానికి చర్యలు ప్రారంభించినట్టు ఆయన చెప్పారు. రోగుల ఉపయోగార్థం ప్రతి వార్డులో వాటర్ డిస్పెన్సర్లు, బయట కారిడార్లలో ప్రత్యేక టీవీ స్క్రీన్లు ఏర్పాటు చేసి సింగరేణి అభివృద్ధి కార్యక్రమాలు, ఆరోగ్య సూచనల వీడియోలను నిరంతరం ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. వాహనాల రద్దీ తగ్గించేందుకు ప్రధాన ఆసుపత్రి పార్కింగ్ సౌకర్యాన్ని మరింత విస్తరించినట్టు చెప్పారు. ఉద్యోగుల ఆరోగ్య చరిత్రను సమగ్రంగా గుర్తించేందుకు ప్రత్యేక యాప్ లో డిజిటల్ హెల్త్ రికార్డు విధానం అమల్లోకి రావడంతో, గత – ప్రస్తుత ఆరోగ్య స్థితులను ఖచ్చితంగా అంచనా వేసే అవకాశం పెరిగిందని ఆయన వివరించారు. హృదయ సంబంధిత అత్యవసర చికిత్సలకు కీలకమైన క్యాత్ ల్యాబ్ మరో 10 రోజుల్లో పూర్తిస్థాయిలో సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. అదే విధంగా ఆసుపత్రి వినియోగించే విద్యుత్ ను నెట్ – జీరో కాన్సెప్ట్ కింద మార్చే దిశగా పెద్దఎత్తున సోలార్ ప్యానల్ వ్యవస్థ ఏర్పాటు పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. దీతో సింగరేణి ప్రధాన ఆసుపత్రి గ్రీన్ ఎనర్జీ వినియోగంలో ఆదర్శ కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. కార్మికుల చేరువులోనే స్పెషలిస్టు వైద్య సేవలు అందుబాటులో ఉంచడం యాజమాన్యం తీసుకున్న ముఖ్య నిర్ణయమని, ఇది ఉద్యోగులకు మరింత భరోసా కలిగిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో సింగరేణియుల ఆరోగ్య భద్రతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటూ ఆసుపత్రుల్లో జరుగుతున్న మార్పులు, ఆధునికీకరణ చర్యలకు యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమని సిఎంఓ కిరణ్ రాజ్ అభిప్రాయపడ్డారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించండి

- నమ్మకం ఉంచి మన అభ్యర్థిని గెలిపిస్తే అద్భుతమైన అభివృద్ధి చేసి చూపుతాం”
- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**ములకలపల్లి, డిసెంబర్ 09, ప్రజాజ్యోతి:** అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కి సహకరించాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కోరారు. మంగళవారం మండలంలోని 18 గ్రామపంచాయతీలలో విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని గ్రామాలు అభివృద్ధి సర్పంచ్ చేతుల్లో ఉంటుందని ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టాలన్న, గ్రామ పంచాయితీ తీర్మానం ముఖ్యం అని అలాంటిది అధికార పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇస్తే ఆటంకాలు లేకుండా అభివృద్ధి జరుగుతున్నదని అన్నారు. మండల కేంద్రంలో ని 5.7 కోట్ల వరకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. పార్టీ అభ్యర్థులను గెలిపించిన మరుక్షణం నిధులు కేటాయించి మండలంలో అభివృద్ధి పనులు చేయింస్తానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అభివృద్ధికి పట్టం కట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర రావు, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకుందాం

- ఎన్నికల నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి.. డీఎస్పీ సతీష్ కుమార్



**అశ్వారావుపేట, డిసెంబర్ 09, ప్రజాజ్యోతి:** పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రజలంతా సహకరించాలని, ఎన్నికల నియమాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పాల్వంచ డిఎస్పి ఆర్. సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల కోడ్ పై పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమంలో డిఎస్పి సతీష్ కుమార్ హాజరై మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమాలని పాటిస్తూ ఎన్నికల సంఘం విధించిన విధంగానే ఖర్చులను చేయాలని, మితిమీరి చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల నియమాలు ప్రజలందరూ పాటించాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీ ల సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై అవగాహన



**దమ్మపేట, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులకు ఎన్నికల వ్యయం, ఎన్నికల నియమాలు, వాహనాల పర్మిషన్, మైక్ పర్మిషన్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు ఎంపీడీవో బి. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దమ్మపేట సొసైటీ ఆఫీస్‌లో జరిగిన ఈ సమావేశంలో డి.సి.ఓ శ్రీనివాస్, ఆడిట్ ఆఫీసర్ నరసింహారావు, పాల్వంచ డీఎస్పీ సతీష్‌కుమా ర్, అశ్వరావుపేట సీఐ నాగరాజు, దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, తహసీల్దార్ (ఇంచార్జ్) వాణీ పాల్గొన్నారు. ఎన్నికల సందర్భంగా అభ్యర్థులు అనుసరించాల్సిన నియమాలు, శాంతిభద్రతలు కాపాడే బాధ్యత, ఖర్చుల లెక్కలు, ప్రచార పద్ధతులు, అనుమతులు వంటి అంశాలను అధికారులు వరుసగా వివరించారు. నియమావళిని కచ్చితంగా పాటించి, ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతం గా జరిగేలా అభ్యర్థులు సహకరించాలని అధికారులు సూచించారు. దమ్మపేట మండల పరిధిలోని అన్ని పంచాయతీల అభ్యర్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏది నిజం...?

- అసలు విస్తీర్ణం ఎంత... ఇప్పుడు ఉన్నది ఎంత..?
- ఒక్క చెరువు..అనేక అనుమానాలు
- ఎన్నో వివాదాలకు కేరాఫ్ అడ్రస్
- సర్వే చేసిన ప్రతిసారి విస్తీర్ణం మారిన దొంతికుంట చెరువు



**అశ్వారావుపేట, డిసెంబర్ 09,ప్రజాజ్యోతి :** నియోజకవర్గ కేంద్రం మున్సిపాలిటీగా రూపాంతరం చెందడంతో పట్టణానికి అతి దగ్గరగా ఉన్న దొంతికుంట చెరువును అభివృద్ధి పరిచేందుకు రూ. 3 కోట్ల రూపాయలు నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం నుండి ఉత్తర్వులు జారీ అవ్వడంతో మంగళవారం రెవెన్యూ అధికారులు సరిహద్దులు నిర్ణయించేందుకు చెరువు విస్తీర్ణంపై సర్వే మొదలుపెట్టారు. ఇంతవరకు బానే ఉన్నా చుట్టూ అనేక అనుమానాలు, వివాదాలు, నెలకొని ఉన్న చెరువు విస్తీర్ణ సర్వే పై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. ఇదే చెరువుపై గతంలో ప్రజలు అనేక ఫిర్యాదులు చేశారు ఫిర్యాదు చేసిన ప్రతిసారి అధికారులు రకరకాల కొలతలు నిర్ధారించడంతో ప్రజల్లో అనుమానాలు మరింత పెరిగాయి. దొంతికుంట చెరువు అభివృద్ధి పేరిట సర్వే చేపట్టడంతో చెరువు విస్తీర్ణం ఎంత...ఇప్పుడు ఉన్నదెంతా... అధికారులు చెప్పిన కొలతల్లో ఏది నిజం..? అనే చర్చ ప్రజల్లో విస్తృతంగా నడుస్తోంది. చెరువు చుట్టూ భూములకు విలువ పెరగడంతో సరిహద్దులు, బఫర్ జోన్లను కొందరు మార్చి వేశారని ఎన్నో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. పారదర్శకంగా సర్వే పూర్తి అయితే.. వెంటనే నిధులను వెచ్చించి అభివృద్ధి పనులు చేయాలని ప్రభుత్వం చూస్తుంది. ఏది ఏమైనా.. ఇప్పటికైనా దొంతికుంట చెరువు సరిహద్దులు బఫర్ జోన్లు అధికారులు కచ్చితత్వంతో గుర్తించి చెరువును అభివృద్ధి పరచాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సభలు, ర్యాలీలకు అనుమతి తీసుకోవాలి



**ఇల్లందు టౌన్, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఆయా రాజకీయ పార్టీలు బలపరిచిన అభ్యర్థులు సభలు, సమావేశాలు, ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఇల్లందు డిఎస్పీ యన్. చంద్రభాను కోరారు. మంగళవారం కొమరారం పిఎస్ పరిధిలోని పోలారం గ్రామంలో ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు దృష్ట్యా ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరుగడానికి ప్రజలు సహకరించాలన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, గ్రూప్ తగాదాలు, ర్యాలీలు, అల్లర్లు జరుగకుండా పోలీసులకు సహకరించాలని పేర్కొన్నారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ నిషేధమని సూచించారు. ప్రతి ఓటరుకు ఇష్టమైన అభ్యర్థికి ఎలాంటి ఒత్తిడి లేకుండా ఓటు వేయాలని, ఓటర్లను బెదిరించడం, బలవంతం చేయడం, ప్రలోభపెట్టడం వంటి చర్యలు నేరమని తెలిపారు. ప్రచారం నిర్ణయించిన సమయాల్లో మాత్రమే చేయాలని, స్పీకర్లు, మైకులు, పోస్టర్లు, ర్యాలీలు అనుమతి ఉన్నప్పుడు మాత్రమే నిర్వహించాలన్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు, ప్రచార పదార్థాలు తీసుకెళ్లవద్దని, క్యూలో నిలబడి శాంతియుతంగా ఓటు వేయాలని, రూ. 50వేల కంటే ఎక్కువ డబ్బులు పట్టుకెళ్ళారాదని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిని గురించి, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు తెలపాలని, డయల్ 100 లేదా కొమరారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు. ఎన్నికల ఫలితాల తరువాత సంబరాలు, బాణసంచా, ర్యాలీలు, భారీ సమావేశాలు పోలీస్ అనుమతి లేకుండా నిర్వహించరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల సిఐ టి. రవీందర్, కొమరారం ఎస్ఐ నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.